క్లుప్తంగా

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

సంస్థాన్ నారాయణపురం: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దివీస్ పరిశ్రమ కృషి చేస్తుందని ఆ కంపెనీ ప్రతినిధులు వెంకటరాజు, సాయికృష్ణ అన్నారు. బుధవారం అల్లందేవిచెర్వు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చెప్పులు, బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదయ్య, ఇద్దయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పూర్తిచేయాలి

భువనగిరిటౌన్ : పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు అన్నారు. బుధవారం పట్టణంలోని పలు వార్డుల్లో ఆయన పర్యటించారు. పెద్ద చెరువు వద్ద జరుగుతున్న ట్యాంక్‌బండ్ పనులను పరిశీలించారు. వార్డుల్లో పారిశుద్ధ్య పనులు పరిశీలించి మున్సిపల్ సిబ్బందికి సూచనలు చేశారు.

గురుకుల పాఠశాల తనిఖీ

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన గిరిజన గురుకుల పాఠశాలను ఎంపీపీ గుత్త ఉమాదేవి బుధవారం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ప్రేంచందర్‌రెడ్డి, సతీష్ తదితరులు ఉన్నారు.

కాల్వ పనుల పరిశీలన



కాల్వ పనులను పరిశీలిస్తున్న జెడ్పీ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణ రెడ్డి

బీబీనగర్: మండలంలోని మక్తా అనంతారం గ్రామ శివారు నుంచి బునాదిగాని కాల్వ మరమ్మతుల్లో భాగంగా చేపడుతున్న గుర్రపు డెక్క తొలగింపు పనులను బుధవారం జెడ్పీ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు సత్తిరెడ్డి, శ్యామ్ గౌడ్, బాల్‌రెడ్డి, ఆంజనేయులు, నరేందర్‌రెడ్డి, అచ్చయ్య, బస్వయ్య పాల్గొన్నారు.

నేడు ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ

రామన్నపేట : మండలంలోని గ్రామాల్లో జరిగిన ఉపాధి హామీ పనులపై గురువారం సామాజిక తనిఖీ నిర్వహించనున్నటు ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఉపాధి సిబ్బంది, అధికారులు హాజరు కావాలని కోరారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న నరహరి

యాదగిరిగుట్ట: మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లికి చెందిన రుద్రబోయిన వెంకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం మృతురాలి కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట పార్టీ ప్రధాన కార్యదర్శి శిఖ శ్రీనివాస్, గౌటి సదానందం, సూధగాని కృష్ణ, తుపాకుల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : భువనగిరి మండలంలోని చందుపట్ల బ్యాంకు పరిధిలోని బండసోమారం గ్రామానికి చెందిన సురుపంగా రవి అనారోగ్యంతో మృతిచెందాడు. చందుపట్ల బ్యాంకు తరపున మృతుడి కుటుంబ సభ్యులకు రూ. 30 వేల ఆర్థికసాయాన్ని బ్యాంకు చైర్మన్ ఎలిమినేటి మల్లారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బూరుగు సౌజన్య లక్ష్మారెడ్డి, నల్ల లక్ష్మి, పెద్దింటి మల్లారెడ్డి, బ్యాంకు సీఈవో దంతూరి నరసింహ, నల్ల మాస రాములు, ముసుకు నవీన్ కుమార్ రెడ్డి, సురుపంగ ఐలయ్య, నర్సింహ పాల్గొన్నారు.

బీఎల్ఓలు అప్రమత్తంగా వ్యవహరించాలి

ఆత్మకూరు(ఎం): కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పుల విషయంలో బీఎల్ఓలు అప్రమత్తంగా వ్యవహరించాలని తహసీల్దార్ ఆడెపు అండాలు అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలకు నిర్వహించిన అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆన్‌లైన్ ద్వార ఓటు హక్కు కోసం, మార్పు, చేర్పుల కోసం చేసుకున్న దరఖాస్తులను బీఎల్ఓలు పరిష్కారం చేయాలన్నారు. ఈ సమావేశంలో డీటీ షఫీయొద్దీన్, సీనీయర్ అసిస్టెంట్ పాండు, ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి పాల్గొన్నారు.

బొడ్డు అజయ్‌కుమార్‌కు నివాళి

రామన్నపేట : రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మునిపంపుల గ్రామానికి చెందిన బొడ్డు అజయ్‌కుమార్ మృతదేహాన్ని బుధవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించి నివాళులర్పించారు. ఆయనవెంట ఎంపీటీసీ గాదె పారిజాత, మార్కెట్ వైస్ చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్‌గౌడ్, నీల దయాకర్, పోచబోయిన మల్లేశం, బలరాం, ఎండీ ఆమేర్, మామిండ్ల అశోక్, సాయి, కుమార్, కర్రె శ్రీనివాస్, గణేష్, ఉయ్యాల సాయి, క్రాంతి, అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

హడలెత్తిస్తున్న గ్రామ సింహాలు

- రహదారులపై గుంపులుగా స్వైరవిహారం చేస్తున్న వీధి కుక్కలు
- బయటకు రావాలంటే జంకుతున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు



ఆలేరు మున్సిపాలిటీలో సంచరిస్తున్న కుక్కలు

ఆలేరురూరల్ : ఆలేరు మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ ప్రజలను హడలెత్తిస్తున్నాయి. ప్రధాన రహదారులు, వీధుల్లో గుంపులు గుంపులుగా సంచరిస్తూ ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించే వారిపై మూకుమ్మడిగా దాడులకు పాల్పడుతున్నాయి. ఇక రాత్రి సమయాల్లో రోడ్లపైకి రావాలంటేనే ప్రజలు భయపడుతున్నారు. ఎటునుంచి కుక్కల గుంపు తమపై దాడి చేస్తాయోనని ప్రజలు తమ ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని మరీ రాకపోకలు సాగిస్తున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. గ్రామ సింహాల భయంతో చిన్నారులను బయటికి పంపాలంటేనే తల్లిదండ్రులు భయపడుతున్నారు. తెల్లవారుజామున వాకింగ్ వెళ్లేవారు, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు చేతిలో కర్ర లేనిదే బయటకు రావడం లేదు. కొన్ని గ్రామాల్లో మూగజీవాలు, పశువులు కూడా వీటి బారినపడుతున్నాయి.

ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు

శునకాల గుంపు రోడ్లనే ఆవాసంగా మార్చుకుంటున్నాయి. దీంతో వాహనదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నాయి. కార్లు, ద్విచక్రవాహనాలను వెంబడిస్తూ వీధి సింహాలు వెంటబడటంతో వాటి బారినుంచి తప్పించుకోపోయి ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ అధికారులు స్పందించి వీధికుక్కల దాడి నుంచి ప్రజలను కాపాడాలని కోరతున్నారు.

గడిచిన ఏడాది కాలంలో..

కుక్కల దాడిలో గాయపడి ఆసుపత్రికి వస్తున్న వారి సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతోంది. కొంత మంది కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి వైద్యం చేయించుకుంటుండగా మరికొంత మంది జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్స తీసుకుంటున్నారు. ఆలేరు మండలంలో గత జనవరి నుంచి డిసెంబర్ వరకు 522 మంది కుక్క కాటుకు గురై చికిత్స తీసుకున్నట్లు వైద్యాధికారులు తెలుపుతున్నారు. జనవరిలో 46, ఫిబ్రవరిలో 41, మార్చిలో 33, ఎప్రిల్‌లో35, మేలో 32, జూన్‌లో28, జులై 119, అగస్టులో 59, సెప్టెంబర్‌లో 42,. అక్టోబర్‌లో 52, నవంబర్‌లో 26 డిసెంబర్‌లో ఇప్పటివరకు 9 కుక్క కాటు కేసులు నమోదైనట్లు ఆసుపత్రి రికార్డులు స్పష్టం చేస్తున్నాయి.

శునకాల నివారణకు చర్య తీసుకోవాలి



మున్సిపాలిటీ వార్డుల్లో విచ్చలవిడిగా కుక్కలు తయారయ్యాయి. వాటి భయానికి ఒంటరిగా రావాలంటేనే భయమేస్తుంది. ముఖ్యంగా రాత్రివేళ్లలో మోటర్ సైకిల్‌పై వెళ్తుంటే వెంటపడుతున్నాయి. అధికారులకు పాలకవర్గానికి వినతులు ఇచ్చిన పట్టించుకోవడం లేదు. శునకాల నివారణకు చర్య తీసుకోవాలి

– బందెల సుభాష్, ఆలేరు మున్సిపాలిటీ

పాలకవర్గంతో చర్చిస్తాం



మున్సిపాలిటీలోని వార్డుల్లో కుక్కలు స్వైర విహారం చేస్తున్న మాట వాస్తవమే వాటి నివారణకు పాలకవర్గంతో చర్చించి తగు చర్యలు తీసుకుంటాం. కుక్కలను పట్టి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసే చర్యలను తీసుకుంటాం. రాత్రి వేళలో కుక్కల దాడుల నుంచి బయటపడడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.

– పి.చక్రపాణి, మున్సిపల్ కమిషనర్, ఆలేరు

ఘనంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ



అభిషేకం నిర్వహిస్తున్న అయ్యప్ప మాలధారులు

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలో బుధవారం అయ్యప్పస్వామి మహా పడి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాలధారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు నామ శ్రీకాంత్‌సంబూద్రి, గోపనబోయిన శ్రీశైలంయాదవ్, కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజుల, మాలధారులు బొబ్బిళ్ల మురళి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, కామిశెట్టి భాస్కర్, జెల్ల మురళి, స్థానికులు దాసోజు భిక్షమాచారి, ముమ్మడి శివకుమార్, పిల్లలమర్రి యాదగిరి, దామోదర్, చంద్రమౌళి, దుబ్బాక శశిధర్‌రెడ్డి, మొగుదాల రమేష్, వీరమళ్ల సత్తయ్య, నాగేష్, ఐలయ్య, గుమ్మడి రాజశేఖర్‌రెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



అడ్డగూడూర్: రాస్తారోకో చేస్తున్న ఆటో యూనియన్ నాయకులు

అడ్డగూడూర్: ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించంతో ఉపాధి కోల్పోయామని తమను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అడ్డగూడూర్ మండల కేంద్రంలో బుధవారం ఆటో యూనియన్ నాయకులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు పరుశరాములు, పరుశురాములు, మురళీ, బాలయ్య, జనార్దన్, వెంకటేష్, నరసింహ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ జెడ్పీటీసీ పూర్ణచందర్‌రాజు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటో కార్మికులు రోడ్డున పడే పరిస్థితి నెలకొందన్నారు. ఆటో కార్మికులకు రాయితీలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



దుప్పట్లు పంపిణీ చేస్తున్న రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ అజయ్‌మిశ్రా

మోటకొండూర్: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రెడ్‌క్రాస్ రాష్ట్ర చైర్మన్, మాజీ ఐఏఎస్ అధికారి అజయ్‌మిశ్రా అన్నారు. మండలంలోని చాడ గ్రామ పరిధిలోని పిట్టలగూడెంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ లక్ష్మీనర్సింహ రెడ్డి, డివిజన్ చైర్మన్ సిద్దివెంకట్‌రెడ్డి, డాక్టర్ విజయ్, మదన్‌మోహన్, స్వర్ణలత, దిడ్డి బాలాజీ, అంజయ్య, జంపాల అంజయ్య, శ్రీనివాస్, హమీద్, ఉపేందర్, స్పందన, రేణుక, సత్యనాథ్, మంగేష్, ముప్పు వెంకట్‌రెడ్డి, చేపూరి అనిల్, మధు తదితరులు పాల్గొన్నారు.

రాజమాత ఫౌండేషన్ సేవలు అభినందనీయం



దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

మోత్కూరు : రాజమాత ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మోత్కూరు ఎస్ఐ ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం పాటిమట్ల గ్రామంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు, ఒంటరి మహిళలకు దుప్పట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కాలంలో ఫౌండేషన్ ఆధ్వర్యంల చేపట్టిన సేవలు చాలా గొప్పవన్నారు. దివ్యాంగుల కోసం ట్రై సైకిళ్లు అందించడం, వృద్ధులకు దుప్పట్లు, వైద్య శిబిరాలు వంటి కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఉదయ్‌కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మనోజ్‌కుమార్‌రెడ్డి, సభ్యులు రచ్చ సర్వారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను కలిసిన నాయకులు



మంత్రి సీతక్కకు పుష్పగుచ్ఛం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరిటౌన్ : మంత్రి సీతక్కను బుధవారం సర్పంచ్ ల ఫోరమ్ జిల్లా కార్యదర్శి ఎలిమినేటి కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులు బుధవారం ఆమెను హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ పదవీ కాలాన్ని పొడగించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ననం పద్మ, కృష్ణ, తంగేళ్లల్లి కల్పన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను మండల నాయకులు బుధవారం హైదరాబాద్‌లోని ఆమె క్యాంప్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎలిమినేటి జంగారెడ్డి, సేవాదళ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పల్లె శ్రీనివాస్, కొరటికంటి శ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



చిన్నారితో మొక్కను నాటిస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

బీబీనగర్: మహిళలు చట్టంపై అవ గాహన కలిగి ఉండాలని జిల్లా మహిళా సాధికారిత బృందం జెండర్ స్పెషలిస్టులు నికిత, భార్గవి, మనీషా అన్నారు. బుధవారం మండలంలోని అంగన్‌వాడీ సిబ్బందికి లింగ సమానత్వం, గృహహింస చట్టం, బాల్య వివాహాలు, హెల్ప్ లైన్ సేవలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.చట్టాల గురించి మహిళలు అవగాహన కలిగి ఉంటే సమాజం ఇంకా అభివృద్ధి చెందుతుందని, చిన్నచిన్న సమస్యలను వారే అధిగమిస్తారని ఆమె పేర్కొన్నారు. ముఖ్యం గా మహిళలు కుటుంబ సభ్యులతో గొడవపడి వివిధ రకాల కేసుల్లో కోర్టుకు వస్తున్నారని, చట్టంపై అవగాహన ఉంటే వాటిని అధిగమిస్తారని అన్నారు. అనంతరం మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు రజిత, విజయలక్ష్మి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు



కిసాన్‌నగర్‌కు వెళ్లే మార్గంలో ప్రధాన రహదారి పక్కన రక్షణ లేని ట్రాన్స్‌ఫార్మర్



జీచ్‌మహిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాల దగ్గర ఉన్న కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్

భువనగిరి : పట్టణంలోని పాఠశాలలు, ఇళ్ల సమీపంలో, రహదారుల వెంట ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. పట్టణంలోని ప్రధాన రహదారి ఇరువైపులా ప్రిన్స్ చౌరస్తా, నల్లగొండ రోడ్డు మార్గంలోని రహదారికి ఇరువైపుల కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. ఈ ట్రాన్స్‌ఫార్మర్లతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని పట్టణ ప్రజలు జంకుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

రైతుల ప్రయోజనం కోసమే నీటి విడుదల

శాలిగౌరారం: ప్రస్తుత యాసంగి సీజన్‌లో వరి నార్లు పోసుకునేందుకు అదును దాటిపోతుందనే ఉద్దేశంతో రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని శాలిగౌరారం ప్రాజెక్టు నుంచి మంగళవారం సాగునీటిని విడుదల చేశామని నీటిపారుదల శాఖ ఏఈ రాములు తెలిపారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదల చేసిన విషయంపై స్థానిక ప్రజాప్రతినిధులు ప్రొటోకాల్ అంశాన్ని లేవనెత్తి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఉన్నతాధికారులకు సమాచారం అందించి సాగునీటి విడుదల చేశామన్నారు. రైతులు, ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు.

కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె



భువనగిరి : హెడ్ పోస్టాఫీస్ కార్యాలయం ఎదుట సమ్మె చేస్తున్న తపాలా ఉద్యోగులు



మోత్కూరు : సమ్మెలో పాల్గొన్న తపాలా ఉద్యోగులు

భువనగిరి : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె బుధవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా స్థానిక హెడ్ పోస్టాఫీస్ కార్యాలయం ఎదుట తపాలా ఉద్యోగులు ప్లకార్డులు పట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు తపాలా ఉద్యోగులు మాట్లాడుతూ కమలేష్ చంద్ర కమిటి సిఫారుసులను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తపాల ఉద్యోగం సంఘం నాయకులు సత్తయ్య, లక్ష్మీనర్సయ్య, వెంకటయ్య, మారయ్య, అంజయ్య,మురళీ, భాస్కర్, సత్తిరెడ్డి, వినయ్, సుకన్య, ఉమారాణి, సునీత, సహర లతీఫ్ పాల్గొన్నారు.

మోత్కూరు : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మోత్కూరు సబ్ పోస్టాఫీస్ ఎదుట తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె బుధవారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ కమలేష్ చంద్రకమిటీ సిఫార్సులను అమలు చేయాలన్నారు. 180 రోజుల పెయిడ్ లీవ్స్ దాచుకునే సౌకర్యం కల్పించాలన్నారు. జీడీఎస్‌లను డిపార్ట్‌మెంట్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ప్రభుత్వ వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌యూజీడీసీ తపాలా ఉద్యోగుల సంఘం డివిజన్ ఉపాధ్యక్షులు ఎండీ మౌలానా, ఎల్లస్వామి, రామచందర్, సాయికృష్ణ, వెంకటాచారి, రాజమల్లు, రాంరెడ్డి, నవ్య, మురళి, బుచ్చయ్య, అంజలి, చరణ్, మధు, తరుణ్, అనీఫ్, సాయికృష్ణ, ఖలీల్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పట్టణ కేంద్రంలోని పోస్టాఫీస్ వద్ద తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె బుధవారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో బీపీఎంలు కరగల్ల కుమార్, యాదగిరి, భానుకుమార్, సత్తిరెడ్డి, సీతారాములు, భానుప్రకాశ్ పాల్గొన్నారు.



భూదాన్‌పోచంపల్లిలో..

బీటీరోడ్డుకు మరమ్మతులు

సాక్షి ఎఫెక్ట్..



మర్రిగూడెంలో ధ్వంసమైన బీటీ రోడ్డుకు మరమ్మతులు చేయిస్తున్న సిబ్బంది

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి– మోటకొండూర్ మండలాన్ని కలుపుకుని, ఆత్మకూరు మండలం కప్రాయపల్లి వరకు వేసిన బీటీ రోడ్డుకు మరమ్మతు పనులు ప్రారంభించారు. ఈ నెల 11న సోమవారం సాక్షి దినపత్రికలో 'ముణ్నాళ్ల ముచ్చటేనా..' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్లు స్పందించారు. ధ్వంసమైన బీటీ రోడ్డు స్థలాన్ని, పగుళ్ల ఏర్పడిన ప్రదేశాలను బుధవారం వారు పరిశీలించి మరమ్మతు పనులు చేపట్టారు. దీంతో సమస్య పరిష్కారానికి కృషి చేసిన సాక్షి దినపత్రికకు ఆయా గ్రామాల్లోని ప్రయాణికులు, వాహనదారులు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కేవైసీ నిరంతర ప్రక్రియ

మోత్కూరు : గ్యాస్ కనెక్షన్‌కు సంబంధించిన ఈ కేవైసీ నిరంతర ప్రక్రియ అని భారత్ గ్యాస్ కార్యాలయం ఇన్‌చార్జ్ ఎస్.ఆంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేవైసీ, బయోమెట్రిక్ చేయించుకునేందుకు వంట గ్యాస్ వినియోగదారులు భారత్ గ్యాస్ కార్యాలయం ఎదుట బారులు దీరుతున్నారన్నారు. ప్రభుత్వం ప్రకటించే రూ.500లకే గ్యాస్ సిలిండర్‌కు ఈకేవైసీ ప్రక్రియకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఈకేవైసీ చేయించుకుంటే రూ.500లకే గ్యాస్ ఇస్తారనే అపోహను నమ్మొద్దని ఈ విషయాన్ని వినియోగదారులు గమనించాలని కోరారు.

బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ

భువనగిరి : ప్రభుత్వం ఆడపిల్లలతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో బుధవారం భువనగిరి బస్టాండ్ ప్రయాణికులతో కిటకిటలాడింది. గత నాలుగు రోజుల నుంచి ప్రయాణికుల సంఖ్య పెరగడంతో బస్సుల్లో కిక్కిరిసి పోవాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. జగదేవ్‌పూర్, నల్లగొండ, ఆత్మకూర్ మార్గాల వైపుకు వెళ్లే బస్సులు సకాలంలో రాకపోవడంతో ప్రయాణికులతో పాటు విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలి

మర్రిగూడ: రాష్ట్రంలోని దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర కృష్ణగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల రిజర్వేషన్‌ను మూడు నుంచి ఐదు శాతం పెంచి పెన్షన్‌ను రూ.6వేలు అందించాలని డిమాండ్ చేశారు. కులాంతర వివాహాలు చేసుకున్న దివ్యాంగులకు రూ.లక్ష ప్రోత్సాహకం అందించాలని కోరారు. దివ్యాంగురాలైన రజిని అనే మహిళకు సీఎం రేవంత్‌రెడ్డి తొలి ఉద్యోగ అవకాశాన్ని కల్పించడం ఆనందదాయకమన్నారు. దివ్యాంగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతోపాటు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ఆయన వెంట జిల్లా నర్సింహగౌడ్, శ్రీనివాస్, రాములు తదితరులు ఉన్నారు

ఉపాధ్యాయులకు శిక్షణ



శిక్షణ ఇస్తున్న ఎంఈఓ గురువారావు

మర్రిగూడ: మండల కేంద్రంలోని హైస్కూల్‌లో బుధవారం ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ గురువారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు తెలుగు, ఇంగ్లిష్, గణితం సబ్జెక్టులపై అవగాహన అవసరమని అన్నారు.హెచ్ఎం నీరుడు అంజయ్య, నోడల్ అధికారి శ్రీనివాస్, హెచ్ఎంలు పాల్గొన్నారు.

మాజీ జెడ్పీటీసీ కుమారుడు మృతి

మర్రిగూడ: మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ పిట్టల ఎట్టయ్య ద్వితీయ కుమారుడు పిట్టల ఇంద్రయ్య అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. ఆయన మృతదేహాన్ని మునుగోడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకుడు ఉజ్జిని రత్నాకర్ రావు, పల్లా నర్సింహారెడ్డి, మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్, కల్లెం యాదగిరిరెడ్డి, చెల్లం పాండురంగారావు, రఘుమయ్య, మారయ్య, ఆకుల వెంకట్రామ్, బడేటి పెద్దయ్య, వడ్డెమాన్ వెంకటయ్య, కొన్‌రెడ్డి పాపయ్య పాల్గొన్నారు.

బాబ్జీ మృతికి సంతాపం

రామన్నపేట : జగ్గయ్యపేటకు చెందిన గురుస్వామి బాబ్జీ ఇటీవల మృతి చెందాడు. బుధవారం రామన్నపేట అయ్యప్ప మాలధారులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జాల శేఖర్‌రెడ్డి, కాలేరు వీరేశం,ఎం.బాబు, మఠం శశిధర్, వనం భాస్కర్, లవనం ఉపేందర్, వడ్లకొండ నర్సింహ, కసిరెడ్డి ఇంద్రారెడ్డి, పాండురంగాచారి, కె.ధుర్యోధన్ ఉన్నారు.



నివాళులర్పిస్తున్న అయ్యప్ప మాలధారులు

సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



రామన్నపేట: నీర్నెముల శివారులో జరుగుతున్న సీసీ రోడ్డు పనులు

సాక్షి ఎఫెక్ట్..

రామన్నపేట: రామన్నపేట– లక్ష్మాపురం గ్రామాల మధ్య సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈనెల 8న సాక్షి దినపత్రికలో 'బీటీ వేశారు.. సీసీ మరిచారు' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు, కాంట్రాక్టర్లు స్పందించి సీసీ పనులు చేపట్టారు.

స్టోన్ క్రషర్‌లపై చర్య తీసుకోవాలని వినతి



తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేస్తున్న జేఏసీ నాయకులు

బొమ్మలరామారం : మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న స్టోన్ క్రషర్లపై చర్య తీసుకోవాలని కోరుతూ ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ మైలారం జంగయ్య బుధవారం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వట్టిపల్లి సుదర్శన్, ఉట్ల రమేష్,మైలారం నర్సింహ, సుంచు యాదగిరి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

లక్కారం వరద కాల్వను పూడ్చొద్దు



వినతిపత్రం అందజేస్తున్న లక్కారం గ్రామస్తులు

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామ శివారులోని తెప్పలచెరువు నుంచి లక్కారం గ్రామ ఊర చెరువులోకి ఉన్న వరద కాలువను పూడ్చొద్దని కోరుతూ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా చైర్మన్ పాశం సంజయ్‌బాబు, మున్సిపాలిటీ 08వ వార్డు కౌన్సిలర్ కొయ్యడ సైదులుగౌడ్ బుధవారం ఆర్డీఓ, ఐబీ డీఈ, తహసీల్దార్ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాశం రఘుపతి, గుండెబోయిన ఐలయ్య, పాశం శ్రీనివాస్ పాల్గొన్నారు.